ఆ రోజు గెస్ట్‌హౌస్ కళకళలాడుతోంది. ఏ ఆఫీసర్‌కి ఏ రకమైన దాహం వేసినా– ఎవరు తమఅవసరాలకోసం వీళ్ళ దాహాలు– ఏ విధంగా ఎన్ని రకాలుగా తీర్చాలనుకున్నా–

తీరాలనుకున్నా ఆ గెస్ట్‌హౌస్ ప్రత్యేకంగా కళకళలాడుతూనే వుంటుంది.

పనీ పాటా లేని పై ఆఫీసర్లు పన్లు కల్పించుకుని. తమ దురద వదిలించుకోటానికి– తేరగా కడుపులు నింపుకోవటానికి– అవసరాన్ని బట్టి కడుపులు చెయ్యటానికీ– తమ క్రింది వాళ్ళ కడుపులు కొట్టటానికీ– అలవాటుగా– ఆనవాయితీగా అక్కడకి వస్తూనే వుంటారు.

వచ్చేముందు క్రింద వాళ్ళకి వర్తమానాలు పంపబడతాయి. వెంటనే కోళ్ళ తలలు ఎగిరి నేలమీద పడతాయి.

ఖరీదైన సీసాలకోసం బార్లవెంట పరుగులు మొదలౌతాయి. ఆ తరువాత కార్యక్రమంకోసం పెద్దమనుష్యులనబడే – ఖరీదైన మనుష్యులు. నల్లటి ముసుగులు వేసుకుని వచ్చేవాళ్ళ 'టేస్ట్'ని బట్టి గుడిసెల్లోకి గృహాల్లోకీ దూరి బేరాలు మొదలు పెడతారు.

ఆఫీసర్స్ దిగే సమయానికి అలుపంతా దాచేసుకుని చిరునవ్వుని పులుముకుని చేతులు కట్టుకుని వినయంగా నిలబడతారు.

అక్కడ్నుంచి మొదలౌతుంది అసలు కార్యక్రమం– చాలా రోజుల్లాగానే ఆ రోజూ– ఆ గెస్ట్‌హౌస్ అలంకరించుకున్న సాని పాపలా వగలుపోతూ–

కుళ్ళును దాచే సెంటులా.

ఆహ్లాదకరమైన వాసనలేని పూలగుత్తిలా

వెగటుగా కృత్రిమంగా వెలలేని వెలయాలి హొంపులా.

అదోలా–ఏదోలా వుంది.

చెదిరిన చెద పురుగుల్లాంటి జనం. అర్థం కాకుండా హడావుడి పడిపోతున్నారు.

వెన్నెముకలేని జీవాలు–వొంగిపోయి మందకొడిగా నడుస్తున్నాయి.

ఇంతకీ ఆ రోజు హడావుడికి అసలు కారణం. ఏదో మారుమూల జిల్లానుంచి సుగుణకి స్వస్థలానికి బదిలీ కావటం–

రామ్మూర్తి లాంటి అర్భకుడికి అనుకోకుండా – అదృష్టం తన్నినట్టు – ఉద్యోగం ఊడి చేతిలో పడటం –

ఇద్దరి డిపార్ట్‌మెంట్లూ ఒకటి కావు. కానీ రెండు పన్లూ అవలీలగా చేయించిన వ్యక్తి – ఎవరైనా– ఏదైనా చేయించగల సమర్థుడు – అన్నిటికీ సమర్థుడు – రామనాథం. ఆఫీసర్‌గా వెలిగే రోజుల్లో అడ్డదారులవల్ల ఎంత సుఖముందో అడ్డమైన గడ్డి తిని జీర్ణించుకోవటంలో ఎంత హోదా వుందో అడక్కుండానే ఆడవాళ్ళను సప్లై చేసే వాళ్ళవల్ల ఎన్ని ఉపయోగాలున్నాయో.

అందినంతవరకూ అనుభవించి అందని వాటికోసం అర్రులు చాచటంలో అందించుకోటానికి అవస్థలు పడటంలో– ఎంత మజా వుందో.

క్షుణ్ణంగా తెల్సుకున్న మొదటి వ్యక్తి రామనాథం. జిల్లాలో ఒక వైద్యాధికారిగా వెలిగిన కాలంలో దివిటీ కన్నా ఘనంగా వెలగలేదు –

కానీ ఆ దివిటీ వెలుగే తమకు ఉపయోగపడకపోదని దాని చుట్టూ తిరిగే పురుగుల్లాంటి నిర్భాగ్యుల్ని – నిర్భాగ్యులుగానే వుంచి – తన పరపతిని పెంచుకున్న ఉద్దండుడు రామనాథం.

తన క్రిందవాళ్ళు వొంగొంగి సలాములు చేస్తూ – తనకి అడ్డమైన గడ్డీ గరిపించి అడ్డమైన పన్లూ చేయించుకోటాన్ని చూసి – తనపై అధికారుల దగ్గిరా – అదే పద్ధతి అమల్లో పెట్టి – పరిచయాలనూ, పరపతులనూ సుస్థిరం చేసుకున్నాడు.

గొంగళి పురుగుల్లాటి ఆ కనుబొమ్మల్నీ కాళ్ళజెర్రిలాంటి ఆ ముక్కునీ, విషాన్ని కక్కే ఆ పెదవుల్నీ, కుళ్ళును దాచుకున్న ఆ కళ్ళనీ, కన్పించని రోగాల్ని దాచుకున్న ఆ శరీరాన్నీ సాధ్విలాంటి శారద ఎలా భరిస్తోందో కానీ.

సబార్డినేట్సు ఒళ్ళు అసహ్యంతో జలదరిస్తూనే వుంటాయి. విధిలేక అతనితో సంపర్కం పెట్టుకున్న వాళ్ళు కళ్ళు మూసుకుని విధిని తిట్టుకుంటూనే వుంటారు.

ఐనా అభాగ్యుడైన రామ్మూర్తికి, కావల్సిన నిర్భాగ్యుడొకడికి వసుదేవుడికి వచ్చిన అవసరం వచ్చింది. రామ్మూర్తి కుటుంబంకోసం.

అతని తల్లిదండ్రులు కని వొదిలేసిన నరంలాంటి పదిమంది పిల్లలకోసం.

ఆ తల్లి దండ్రులు జారవిడుచుకోలేని పరువు ప్రతిష్టల కోసం.

పెద్దరికం కట్టబెట్టిన రామ్మూర్తి భార్యకోసం – ఆ బంధం ప్రసాదించిన నలుగురు నలుసుల కోసం – నిండీనిండని వాళ్ళ పొట్టలకోసం – ఎండిపోయిన వాళ్ళ ఆకారాల కోసం – అందుకనే – రామ్మూర్తి సన్నిహితుడికి – రామనాథం కాళ్ళు పట్టుకోక తప్పలేదు –

రామనాథం చిరునవ్వు నవ్వాడు.

ఆ నవ్వుకు ఖరీదు కట్టటంకోసం రామ్మూర్తి కట్టిన తాళి మార్వాడీ చేతుల్లో జాలిగా ఏడ్చింది.

అది పొలదన్నట్టు వాళ్ళ నోళ్ళు కొట్టుకు కొట్టుకు మూతలు పడ్డాయి.

సీసాల మూతలు, మూతలు తెర్చుకుని పొగలు కక్కాయి. ఆ రోజు కార్యక్రమంలో– అది ఒక భాగం ఐతే– ఆకలి తీర్చే ఘట్టం మరొకటుంది – దానికోసం ఆహారంగా తీసుకురాబడింది సుగుణ – ఆ రోజు వచ్చిన పెద్ద మనుష్యు లందరికీ– ముఖ్యంగా రామనాథానికీ, తమ కోసం చంపబడ్డ కోడిపిల్లకీ.

ఈ కన్నెపిల్లకీ తేడాలేదు – అది పంటి కింద నలిగి ఆకలిని తీరుస్తే – ఇది వొంటి కింద నలిగి ఆకలి తీరుస్తుంది – అందుకే జరగబోయే ఘట్టాలను తల్చుకుంటూ – ముసిముసి నవ్వుల్తో సిగరెట్లను ఊదేస్తూ.

ఛీర్స్‌తో పేకాట జోరుగా మొదలు పెట్టారు.

రామ్మూర్తి పంచంక్రింద దాచిన ఖరీదైన బాటిల్‌ని ఒక్కొక్క దాన్నీ తీస్తూ– వాళ్ళ గ్లాసులు నింపుతున్నాడు.

కైపెక్కిన కళ్ళకు కైమా ముద్దలు పసగ్గా కన్పిస్తుంటే, కసకసా నముల్తూ సిగరెట్లను బిగిస్తున్నారు.

"పంఢర్‌పూర్....కైమా....ఖాదూ...., అంటూ....పండరపూర్...." మరో పెగ్గేసుకుంటూ నిగ్రహించుకోటానికి అవస్థలు పడుతున్నాడు రామనాథం.

"సార్ నిజంగా మీరు తల్చుకుంటే.... చెయ్యలేనిది లేదు సార్.... పాపం ఆ సుగుణకి మీ హయామ్‌లోనే అదృష్టం పట్టింది" రామనాథం మోచేతిక్రింద నీళ్ళు తాగే అతన్ని తయారుచేసిన అతను తయారు చేసిన కొత్త లక్ష్మీపతి, వెకిలితనాన్ని పెదాల్లో దాచుకుని పళ్ళు బిగించిమరీ నవ్వాడు.

"ఊ....పడుతుంది....పట్టింది.... అది నా మాటంటే ఏనాడో పట్టేది–"

నిషా తలకెక్కిన రామనాథం తల పంకిస్తూ ముక్కుల్ని చూస్తూ అన్నాడు.

"దాని బొంద పెద్ద పత్తిత్తులా కబుర్లు చెప్తుంది. నే జెప్పా....సార్ చెప్పినట్టు వింటే బదిలీ కావటం బ్రహ్మవిద్యకాదని... నీతులు చెప్పింది....అడ్డమైనతిట్లు తిట్టింది.. ఇప్పుడేం జేసిందీ...."

వొంకరగా నవ్వాడు బ్రతుకంతా వొంకరగా లాక్కొస్తున్న లక్ష్మీపతి.

అతను చేసే ఉద్యోగమేమిటో తెలీదు. బేవర్సుగా అడుగుల్ని పట్టుకునీ – పెద్ద మనుష్యుల మోచేతి క్రింద నీళ్ళు త్రాగీ– ఈ నాటికి ఘరానాగా – కార్లలో తిరగ్గలుగుతున్నాడు. ఆ సిల్కు చొక్కాలకీ, రవ్వల

గెస్ట్ హౌస్‌లలో బలవంతుల దాహానికి బలి అవుతున్న అబలల తిరుగుబాటు!

# కలుపుమొక్కలు

కె.వి. కృష్ణకుమారి




దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!




హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.

డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడి గుడి వద్ద, తెనాలి. బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.




**35 M. M. Silent Movie Home Cinema Projector**



Price Rs. 90.
For detailed Cataloguesend 70 np. stamp. Write in English
FILM COMPANY,
3, T. C. N. Street, Sivakasi.

ఉంగరాలకి - కారుకి - కారు పెట్రోలుకి - కట్టించుకున్న ఇంటికి పెట్టుబడి పెట్టింది - వడ్డీవ్యాపారంలో పేరు తెచ్చుకున్న లక్ష్మి.

పెట్టుబడి వొంటితోసహా పెట్టింది కనుక. పెట్టింది తీసుకునే ప్రశ్నేలేదు-

అందుకనే అప్పట్నుంచీ - వెధవ ఆకల్ని అనుభవించిన లక్ష్మీపతిని, పతిగా ప్రచారం చేస్తూ- "వరులకోసం-" లక్ష్మీపతి పరపతి కోసం -, ఈ విధంగా కూడా ఉపయోగపడుతూ వుంటుంది - సార్ - ఆకలి తీర్చటం కోసం - పాపం పెళ్ళామైనా వెనుకాడ్దు - అందుకనే - ఆ పెద్ద మనుష్యులందరికీ లక్ష్మీపతి అంటే గౌరవం. పెళ్ళున నవ్వుతూ - ఫెళ ఫెళా ముక్కలు పంచుతున్నాడు లక్ష్మీపతి.

"కొంతమంది ఆడోళ్ళంతే.... మొదట్లో కూస్తి బెట్టు సేత్తారు" మన పంజా విడ కుంటే సాలు తెలుసుద్ది ఈళ్ళ యవ్వారం. తన పంజాలో చిక్కుకున్న ఎందరో అమాయకుల్ని తల్చుకుంటూ కులుక్కుంటూ నవ్వుకున్నాడు లోకనాధం. లోకనాధం వీధికుక్కలాంటివాడు. వాడి తండ్రి లక్ష్మీపతి లాంటివాడు. అట్లా సంపాదించిన పాపిష్టి సొమ్ముతో పాపిష్టివాడుగా వీధిన పడ్డాడు లోకనాధం.

అందుకే ఏ ఆడదాన్ని చూసినా అతని రక్తంలోని కుళ్ళిన చెడు కణాలు బాధలు కూడా మర్చిపోయి మరుగులు పట్టినట్టు గంతులు వేస్తాయి.

మురుగులోకి లాగి తమాషా చూస్తాయి. అందుకనే లోకనాధానికి గవర్నమెంట్ హాస్పిటల్లో క్రమం తప్పకుండా అటెండెన్స్ వేసుకుంటేనేగానీ రోజు గడవదు.

అతని రక్తంలో పెన్సిలిన్ ఎక్కువ శాతంలో వుందో సిఫిలిటిక్ క్రిములు ఎక్కువగా వున్నాయో బ్రహ్మకైనా చెప్పటం కష్టం.

ఈ శీతాన్ని భరించలేకే మహా సాధ్వి లాంటి భార్యకూ సరఫరాచేసి నిశ్చింతగా నిద్రపో గల్గుతున్నాడు లోకనాధం.

"అరే....ఎంత షేపయ్యా........తొందరగా ముక్క లెయ్యండీ." త్వరపడుతున్న రామనాధం కళ్ళు పక్క గదికి అడ్డంగావున్న కర్టెన్ని చీల్చలేక తడబడుతున్నాయి-

రామనాధం అవస్థను అర్థం చేసుకున్నది - అనుభవజ్ఞుడైన ఆనందరావు-

ఆనందరావో - పేరుపడ్డ పెద్దమనిషి - పొట్టపొడిస్తే అక్షరం రాకపోయినా - తన పలుకుబడితో - ఎందరి పొట్టల్లోనో పోట్లుపొడిపించి - కోట్లు ఆదా చేశాడు.

కన్నుపడ్డ ఆడపిల్ల కోసమల్లా ప్రయ

# ధూమ పతాకం



ఉగాది శుభ సమయాన
ఉన్నదున్నట్లు చెబుతున్నా
సోమరిపోతుల కీలోకంలో
చోటు లేనే లేదన్నా!

పల్లెలో పరిశ్రమిస్తాడు కర్షకుడు
మిల్లులో వొళ్ళు హూనం చేసుకుం
టాడు కార్మికుడు
ప్రగతిశీల కవుల కావ్యానికి
పరిశ్రమించే మానవుడే నాయకుడు

తీయని ఉగాది శుభవేళ
కోయిళ్ల పాట రుచించదేల?
నలుదెసల మారుమ్రోగే ఫ్యాక్టరీ
కూత
మన పాలిటి అభినవ భగవద్గీత

ధూమ పతాకం చేతగొని
యేమంటున్నది ఆ గిర్నీ?
పాతకాలమును మరువమని
కొత్త జగము నిర్మించమని.

—డాక్టర్ దాశరథి

త్నించటం, కన్నె పిల్లల జీవితాలతో ఆట ఆడటం అతని హాబీ. ఆ హాబీలో ఇరుక్కుపోయిన అమాయకులు ఈ విధమైన ఆటలో పావులుగా వాడబడుతూ వుంటారు.

తమ అవసరాలకోసం చిక్కుకున్న ఆనందరావు ఉక్కు పంజాలో బ్రతికున్నన్నాళ్ళూ - రక్తకన్నీరు కారుస్తూనే వుంటారు. రక్తంలాంటి ద్రవంతోబాటు- ఈ రక్తాన్ని కలుపుకు త్రాగితేనేగానీ నిద్ర రాదు ఆనందరావుకి.

అందుకనే రామనాధం బాధని తేలిగ్గా అర్థం చేసుకోగలిగాడు.

ఐనా.

తొందరెందుకు రామనాథం? నువ్వు చేసిన సహాయానికి తప్పకుండా ప్రతిఫలం కోసమైనా లొంగిపోవాలి సుగుణ-తప్పదు. ఒక విధంగా తన అవసరం తీర్చి కొనుక్కున్నట్టి పువ్వు ఇవాళా టైమ్ చాలకపోతే రేపు పోతే మరో నాడూ మొత్తానికది నీ సొత్తు...."

కన్నుకొడుతూ వికటాట్టహాసం చేశాడు. ఆనందరావ్. "ఏమోయ్.... ఆనందరావ్ ఈ రామ్మూర్తికి బొత్తిగా అనుభవం లేనట్టుంది. ఇంత అర్భకుడేమిటోయ్.... తెమ్మను మరో సీసానీ-"

మరోసారి వొంకరగా నవ్వాడు లక్ష్మిపతి- ఆ ఒక్కమాటకీ లుంగలు చుట్టుకుపోతూ పరుగు తీశాడు రామ్మూర్తి.

వెళ్ళినంత వేగంగా నూ-సీసాను చొక్కాలో దాచుకుని భయం భయంగా తిరిగి వచ్చాడు.

మళ్ళా అందరి గ్లాసులూ సగానికి నిండాయి.

"షారీ....షారీ........ షోడా......షోడా ఎక్కువ పొయ్యాలి........లేపోతే....మా షారద....అదే శా....ర....ద....నా వైఫ్.... వూరోక్కదు.... పక్కమీదకి రానీదు...."

భయమున్నట్టు చేతులు అడ్డం పెట్టాడు రామనాధం,

"శారదాదేవి కోసమని.. మగతనాన్ని వృధాపుచ్చుకుంటావా.. పోనీ యు ఆర్ కరెక్ట్.. - మీ శారదా - మా సరళా .... ఊరోక్కరు. వాళ్ళ పవిత్రత అటువంటింది.. ఐనా.. మొగాళ్ళం., భస్తామూ...- ఇటువంటి వెధవ పన్లు చేసినప్పుడు - రాత్రుళ్ళు ఇక్కడే వుండి - మొహాన్ని కడుక్కుని - ప్రొద్దున్నే ఇంటికి పోతాం.. కొత్తా ఏమిటి ?-"

మద్యాన్ని మంచినీళ్ళల్లా త్రాగే ఆనందరావుకి మత్తు ఒక పట్టాన రాదు.

"యష్...; యు ఆర్ కరెక్టు.... షారీ.... షారీ.... షోడా...." గ్లాస్ గడగడా ఖాళీ చేశాడు రామనాధం.

"ఇదేదో కొత్తైనట్టు- వెధవ పోజు వీడూనూ. ఎన్నాళ్ళు తాగి పడిపోలేదు. ఎందర్ని మరగలేదూ?"

కసిగా పెదాలు కొరుక్కుంటున్న ఆనందరావు గుండెలో ప్రక్క గదిలోని గాజుల చప్పుడు జిల్లని మ్రోగింది.

అతి కష్టంమీద ముక్కలు పట్టుకుంటున్న రామనాధం ఆనందరావుని చూసి కన్ను గీరాడు.

"పాపం గదిలో ఎంత సేపుంటుంది.... రమ్మను....మజా చేద్దాం...."

రామనాధం కళ్ళలోవున్న ఎర్రజీరకి వొణికిపోయాడు అనుభవంలేనిరామ్మూర్తి.

"పబ్లిగ్గా ఏమ్మజానోయ్.... నా పిండా కూడూ.... పోనీ రమ్మనూ...."

నోరు చప్పరించాడు ఆనందరావు-

లక్ష్మిపతి, లోకనాధం- డోస్ ఎక్కువైనట్టు బొమ్మల్లా-ముక్కల్ని గుప్పు మిటకరించి చూస్తూ- వేస్తున్నారు.



## రాళ్ళపల్లివారికి సన్మానం

సంగీత సాహిత్య సవ్యసాచి శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మగారికి ఫిబ్రవరి 19 వ తేదీన బెంగుళూరులోని కన్నడ సాహిత్య పరిషత్తులో వైభవంగా సన్మానం జరిగింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అధ్యక్షుడైన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి రాళ్ళపల్లి అభినందన గ్రంథం "అనంతరాగం"ను ఆవిష్కరించినారు. ప్రసిద్ధ కన్నడ సాహిత్యవేత్త రాళ్ళపల్లి వారికి సన్నిహితులు అయిన డాక్టర్ వి. సీతారామయ్య సూవెనీర్‌ను, రాళ్ళపల్లి వారి సంస్కృత రచనల సంకలనము "అనంత భారతి"ని ఆవిష్కరించినారు. ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ అధ్యక్షులైన శ్రీ కె. వి. గోపాలస్వామి శర్మ గారికి వెయ్యినూట పదహార్లను, దుశ్శాలువను ఇచ్చి గౌరవించినారు. రాళ్ళపల్లి అభినందన సమితి అధ్యక్షులైన శ్రీ బాలాం త్రపు రజనీకాంతరావు సమితితరఫున శర్మ గారికి వెయ్యినూటపదహార్లను, దుశ్శాలువను ఇచ్చి సత్కరించినారు. పిమ్మట శర్మ గారిపై తాము వ్రాసిన అభినందన గీతమును పాడి వినిపించినారు. డాక్టర్ బి. రామరాజు, డాక్టర్ తిమ్మావజ్ఝల కోదండ రామయ్య, డాక్టర్ మల్లెమాల వేణుగోపాల రెడ్డి శర్మగారి సంగీత సాహిత్యసేవలను గూర్చి మాట్లాడినారు. డాక్టర్ ఆర్వీయస్. సుందరం ఆహ్వానించగా, ఘట్టమరాజు అశ్వత్థ నారాయణ వందన సమర్పణం గావించినారు. డాక్టర్ వీణా దొరస్వామి అయ్యంగారు వీణాకచేరితో సభ సమాప్తం అయింది.

"షుగుణ్ణి- (రమ్మనూ-"

వెకిలిగా అరిచాడు రామనాథం-

"సార్., మరో ఆవిడ కూడా వుంది సార్.."

"మ్రరో.. ఆవిడా,,!!!"

అందరూ ఆశ్చర్యంగా - ఆశగా - తలలు పైకెత్తారు-

"ఎస్ సార్.. సుగుణ ఫ్రండుట.... ఆ అమ్మాయికి.. ఏదో కావా.. లేమో...."

మంచుగడ్డల మధ్యన పెట్టినట్టు వొణికి పోతూ అన్నాడు రామ్మూర్తి.

"యూస్‌లెస్ ఫెలో.. దానికి వొణికి ఛస్తావేం.. ఇద్దరైతే మరీ మంచిదీ....... అందరం ఓ పట్టు పట్టచ్చు....మొత్తానికి అసాధ్యుడివోయ్....దొడ్డిదారిగుండా ఇద్దరు పిట్టల్ని పట్టావ్....ఛాయిస్....మన చీఫ్ గెస్ట్‌దే మిగతాది...."

ఆనందరావు శ్లేషని అర్థం చేసుకున్న అందరూ విరగబడి నవ్వారు.

ఆ తరువాత మొదలైంది సంధి ప్రేలాపన.

ఒక్క మాట విన్పించినా చాలు పరువు గల ఆడది తల పగలకొట్టుకు ఛస్తుంది.

ఏ ఒక్కరి భార్యవిన్నా ఈ మేడి పళ్ళ తలలు ముక్కలు కాకుండాపోవు.

భార్యల పవిత్రత పరదాలు దాటకూడదని పచ్చని పసుపు తాళ్ళ మధ్యన పవిత్రంగానే మిగలాలనీ స్త్రీ అంటే- పవిత్రతతో పెరిగి పాతివ్రత్యంతోనే చావాల్సిన దేవతా స్వరూపమనీ-

నమ్మి స్త్రీని బ్రతికిస్తున్న పెద్దవాళ్ళు - నమ్ముకుని బ్రతుకుతున్న స్త్రీ మూర్తులూ - వీళ్ళ విషపు నాలుకల సెగలకే - మాడి మసైపోయినా ఆశ్చర్యం వుండదు.

వినలేని రామ్మూర్తి కళ్ళముందు, చాలీచాలని బట్టల్లో - పరువుని పవిత్రంగా - కాపాడుకోవాలనీ-, శీలాన్ని పదిలంగా జాగ్రత్తపరచుకోవాలనీ-, అష్టకష్టాలూ పడుతున్న తన వాళ్ళు గుర్తుకువచ్చి-

గుండెకు కోత పడినట్టై.

కళ్ళల్లో రక్తం చిమ్మినట్టై.

"శివ శివా" అంటూ రెండు చెవులూ మూసుకున్నాడు. అంతలో కళ్ళముందు మెరుపులు మెరిసినట్టైంది.

అందరి గుండెలూ గొంతుకలో కొచ్చినట్టైంది.

మరుగుతున్న రక్తం గుండెను చీల్చుకుని బైట చిమ్మినట్టైంది: అంతనిషా ఒక్కసారి దిగినట్టు గావుకేక పెట్టాడు రామనాధం.

"షా....శారదా....!!!"

అపర కాళిలా నిలబడివుంది శారద.

శారద వీపుకి అతుక్కుపోయి వెక్కిళ్లు పెడుతోంది సుగుణ-

"ఏం ఎందుకంత ఆశ్చర్యం? ఒక పట్టు పడతానన్నారుగా.... నేనూ ఆడదాన్నే-

ఆ మాటకొస్తే.. రామనాధంగారి భార్యగా అంతకన్నా హీనమైనదాన్ని.... చూస్తారేం....???"

ఆడపులిలా గర్జిస్తున్న శారదని చూసి నీళ్ళు కారిపోయా రందరూ-

విస్కీ ఆవిరైపోయి - కళ్ళముందు విచిత్రంగా తిరుగుతోంది.

మాటపడిపోయిన వాడిలా - మిడిగుడ్లేసుకుని చూస్తున్న రామనాధాన్ని కుక్కని చూసినట్టు చూసింది శారద -

పిచ్చికుక్కల్లాంటి మిగతా వాళ్ళని కాల్చేసేటట్టు చూసింది.

"మిస్టర్ ఆనందరావ్........ఆడదంటే అంత తేలికనుకోకు. మీ సరళా, ఈ శారదా లాంటిదే. ఈ సుగుణకూడా నువ్వు వొళ్ళు గుల్ల చేసుకుని చస్తే నీ సరళ నీ పిల్లలకోసం నువ్వు చేసుకున్న పాపానికి ఉద్యోగంకోసం ఈ రామనాధంలాంటి వాళ్ళని ఆశ్రయిస్తే ఆవిడా, సుగుణ స్థితిలోనే వుంటే నీ ఆత్మ ఏం చేస్తుంది?

సంతోషంతో గంతులు వేస్తుందా?-

వాటాలకోసం ఎగబడుతుందా?

ఒక పట్టు పట్టాలని త్వరపడుతుందా?

లేకపోతే చేసిన పాపం చేసుకున్న దాని పాలిట శాపంలా ఈ రామనాధానికి అందించి కళ్ళు మూసుకుంటావా?

లేక- చచ్చినా- కుళ్ళి చస్తావా?

"రాస్కెల్స్.... అవసరంకొద్దీ ఉద్యోగాలు చేసే వాళ్ళంతా మీ కాళ్ళ క్రింద కొచ్చే తొత్తులు కారు....

అమాయకులైన ఆడపిల్లలు - మీ మాటలకూ - వేషాలకూ మోసపోయి.... ఎంతమంది నాశనం అయారో?

ఇంకెంతమంది అవబోతున్నారో - సుగుణ మా అమ్మాయికి ప్రాణస్నేహితురాలు,...తండ్రిలాంటి రామనాధం కోరికని పరోక్షంగా విని నీ కాళ్ళమీదపడి భోరున ఏడ్చింది.

సుగుణ ధర్మమాఅని మీ నిజస్వరూపాలు కళ్ళారా చూడగలిగాను.

ఎవ్వరూ విని సహించలేని మాటలు వింటూ ఈ రెండు గంటలూ సహించగలిగాను.

ఈ రామనాధం భార్యనైన నేరానికి.

అదే నేరానికి మరో అభ్యర్థన- మా అమ్మాయి గీత ఉద్యోగం చెయ్యాలనుకుంటోంది, ఈ తండ్రి సొమ్ము తనకి అక్కర్లేదుట.... ఎవరైనా ఇప్పిస్తారా?".... ప్రతిఫలం తీసుకునే.... సుగుణలాంటిదే.... మా అమ్మాయి....

మరో మాట.....

నాకూ స్వతంత్రంగా బ్రతకాలని ఉంది. మా వారు చేసిన నేరాలకి నేనూ శిక్ష అనుభవించాలి.... అందుకే.... నాకూ ఒక ఉద్యోగం కావాలి—

రామనాధంగారికి, భార్యకి ఉద్యోగం ఇవ్వటం నామోషి ఐతే....ఆనందరావుగారైనా ఆఖరికి లక్ష్మిపతి గారైనా భయపడకండి. నేనూ సుగుణలాంటి దాన్నే...."

ఎడా పెడా మంచు గడ్డలతో బాదుతున్నట్టూ మంచు కొండలమధ్య బంధించినట్టూ.

వాలిపోయి నీరుకారి - పడిపోతున్న రామనాధాన్ని పట్టుకునే శక్తి.... అక్కడున్న ఎవరిలోనూ మిగిలిలేదు. ★

